ఆసుపత్రి రోడ్లు బురదమయం

- ఇబ్బంది పడుతున్న పేషెంట్లు
- దృష్టిసారించని జీజీహెచ్ అధికారులు


బురదమయంగా జీజీహెచ్ ఆస్పత్రిలోని రోడ్లు

కోల్‌సిటీ: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి(జీజీహెచ్)కి వెళ్లే దారులు ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంగా మారాయి. దీంతో ఆసుపత్రికి వచ్చి వెళ్లే పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఇద్దరు పేషెంట్లు కూడా జారీ పడ్డారని సమాచారం. డయాలసిస్ పేషెంట్లు నడవలేక ఆటోలో వెళ్లడానికి ప్రయత్నం చేసినప్పటికీ, ఆటో డ్రైవర్ బురదలో రావడానికి సాహసం చేయని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ఆసుపత్రి అధికారులు స్పందించి మరమ్మతు చేపట్టాలని పేషెంట్లు డిమాండ్ చేస్తున్నారు. కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనం కందకాల్లో ఇటీవల కూలి అదుపుతప్పి జారిపడి మృతిచెందాడు. బురదమయంగా మారిన రోడ్లపై పేషెంట్లు జారిపడే ప్రమాదం ఉంది. పక్కనే కొత్త భవనం నిర్మాణం కోసం భారీ కందకాలు తవ్వి ఉన్నాయి. అధికారులు స్పందించకుంటే మరో ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేషెంట్లు ఆందోళన చెందుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెద్దపల్లిరూరల్: ప్రభుత్వడిగ్రీ కాలేజీలో పూర్వవిద్యార్థులు


రామగుండం: గురువులతో పూర్వ విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 18 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు (2003–2006బ్యాచ్) ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. తమకు చదువు చెప్పిన గురువులను సత్కరించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య, పర్శరాం, కృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో సిల్వర్ జూబ్లీ వేడుకలు

రామగుండం: పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1997–98లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారికి చదువు చెప్పిన గురువులు శంకరయ్య, జ్ఞానమ్మ, పద్మారాణిని ఘనంగా సన్మానించారు. సిల్వర్ జూబ్లీ వేడుకల జ్ఞాపిక బహూకరించారు. అనంతరం సామూహిక భోజనం చేశారు.

సింగరేణిని ప్రయివేటీకరించకుండా కార్యాచరణ


మాట్లాడుతున్న చందర్

గోదావరిఖని: రాష్ట్రంలో బొగ్గు బ్లాకుల ప్రయివేటీకరణపై బీఆర్‌ఎస్ కార్యాచరణ ప్రకటిస్తుందని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థను ప్రయివేటీకరించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. టెండర్ ప్రక్రియ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెళ్లడం విచారకరమన్నారు. అధికారంలోకి రాకముందు ఒకరకంగా, వచ్చిన తర్వాత మరో విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. టోపీ పెట్టుకుని తట్టా, చెమ్మస్‌తో మొదటిసారిగా అసెంబ్లీలో అడుగు పెట్టిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఈ విషయంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుమూలంగా సింగరేణి అస్తిత్వం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. సమావేశంలో నాయకులు మురళీధర్‌రావు, జాహిద్‌పాషా, బొడ్డు రవీందర్, రవీందర్‌రెడ్డి, చెలుకలపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, కళావతి, ముదాం శ్రీనివాస్, కొటం బాబు పాల్గొన్నారు.

పరామర్శ



రామగుండం: రామగుండం సీనియర్ పాత్రికేయుడు, రైల్వే ఉద్యోగి సీవీ.శ్రీనివాస్ ఇటీవల బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలో నివాసముండే బాధిత కుటుంబాన్ని ఆదివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ పరామర్శించారు. అదేవిధంగా రైల్వేస్టేషన్ ఎదుట ఉన్న అజీం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సదరు కుటుంబాన్ని కూడా ఎమ్మెల్యే పరామర్శించారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి


గోదావరిఖనిటౌన్: పూలమాల వేస్తున్న సంధ్యారాణి


పెద్దపల్లిరూరల్: బీజేపీ కార్యాలయంలో..

సుల్తానాబాద్: డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు హిందువులందరూ కృషి చేస్తారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో డా.శ్యాంప్రసాద్‌ముఖర్జీ వర్ధంతి నిర్వహించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి గజబీంకార్ పవన్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బుర్ర సతీశ్‌గౌడ్, పట్టణ కార్యదర్శి పోచంపల్లి ఈశ్వర్, సీనియర్ నాయకులు మెండ శంకరయ్య, వైద్య లక్ష్మణ్, దేవసాని లచ్చయ్య, గసిగంటి నాగరాజు, వైద్య శివకృష్ణ, గజబీంకార్ గణేశ్, గుడ్ల గణేశ్ పాల్గొన్నారు.

గోదావరిఖనిటౌన్: శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ వర్ధంతిని స్థానిక పరశురామ్‌నగర్, జీఎం కాలనీల్లో బీజేపీ నాయకులు గోపగోని నవీన్‌గౌడ్, గుండబోయిన భూమన్న ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి హాజరై నివాళి అర్పించారు. బీజేపీ నాయకులు కొండపర్తి సంజీవ్, కోమల్ల మహేశ్, చుక్కల రాములు, కొమ్మ స్వామి, జక్కుల ప్రవీణ్, శివరామకృష్ణ, విశ్వనాథ్, సత్యనారాయణ, పంగ రవి, పద్మ, నర్సయ్య, కిషోర్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో..

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీకి బీజేపీ నేతలు నివాళి అర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కావేటి రాజ్‌గోపాల్, మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, నాయకులు దాడి సంతోష్, కోదాటి రమణారావు, రాజం మహంత, రాకేశ్, వేల్పుల రమేశ్, గుడ్ల సతీశ్, వంశీ, పిట్ట వినయ్, రాజు, శ్రీనివాస్, రాజేందర్, మహేశ్, వేణు పాల్గొన్నారు.

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌లో బీజేపీ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి నిర్వహించారు. నాయకులు కొక్కుల భద్రయ్య, సంకెన్నె నర్సయ్య, తీగెల అశోక్‌గౌడ్, వడ్లకొండ సంపత్, వోడ్నాల శేఖర్, ఉమేశ్, ఆశాడపు వెంకటేశ్, తిరుమల వాజ్‌పేయి, శ్రీనివాస్ ఉన్నారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక పోటీలు

మంథని: మంథని మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు 24న నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. 2024–25లో 4వ తరగతి చదువుతూ 2015 సెప్టెంబర్ 1 నుంచి 2016 ఆగస్టు 31 మధ్య జన్మించిన విద్యార్థులు పోటీల్లో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. ఎంపికలో పాల్గొనే విద్యార్థులు మూడో తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్, స్టడీ సర్టిఫికెట్‌లతో మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మండల స్థాయి క్రీడల కోఆర్డినేటర్ కొమురోజు శ్రీనివాస్‌కు రిపోర్టు చేయాలని పేర్కొన్నారు.

కనగర్తిలో..

ఓదెల: క్రీడా పాఠశాలలో ప్రవేశానికి మండలంలోని కనగర్తిలో దాసరి హన్మయ్య పద్మ పాఠశాలలో 24న మండలస్థాయి సెలక్షన్స్ జరగుతాయని ఎంఈవో ఆరెపల్లి రాజన్న పేర్కొన్నారు.

ముత్తారం: క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశాల ఎంపిక కోసం 24, 25న ముత్తారం జెడ్పీ పాఠశాలలో క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు 27, 28న పెద్దపల్లిలో జిల్లాస్థాయిలో పోటీలు ఉంటాయి.

స్పోర్ట్స్ స్కూల్‌లో అడ్మిషన్ కోసం సెలక్షన్స్

ఎలిగేడు: తెలంగాణ స్పోర్ట్స్‌స్కూల్(టీజీఎస్‌ఎస్) హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లో 4వ తరగతిలో అడ్మిషన్స్ (2024–25) కోసం 24న మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో జరుగుతాయని మండల విద్యాధికారి వి.కవిత తెలిపారు.

క్రీడా పాఠశాలకు ఎంపిక పోటీలు

కాల్వశ్రీరాంపూర్: 2024–25 విద్యాసంవత్సరంలో క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం అర్హత కలిగిన విద్యార్థులకు ఎంపిక పోటీలు 25న మంగళవారం కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో నిర్వహించనున్నట్లు ఎంఈవో సురేందర్ కుమార్ తెలిపారు. వివరాలకు ఆరుముల్ల ప్రసాద్ ఫోన్ నంబర్ 9177964751 సంప్రదించాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

జీడీకే–11 గనిలో కార్మికుడికి గాయాలు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని జీడీకే–11 గనిలో కోల్‌కట్టర్ రాంపెల్లి మల్లయ్య గాయపడ్డాడు. ఆదివారం గనిలోని మెయిన్ ఇంక్లయిన్‌లో సపోర్టింగ్ గడ్డర్లు అమర్చుతుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. గాయపడిన అతన్ని ఏరియా ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు.

ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించడమే కర్తవ్యంగా ముందుకు సాగుతున్నామని జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా అన్నారు. యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరణ చేసే విధంగా ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. నాయకులు చిలుక శంకర్, బుచ్చయ్య, రాయమల్లు, రాజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

ఓదెల: ఓదెల గ్రామానికి చెందిన బండి రామస్వామి(75) అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్‌కు నేత్రాలను ఆదివారం దానం చేశారు. నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి ఎం.భీష్మాచారి మృతుడి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. స్పందించిన మృతుని కుమారులు, కూతుళ్లు, అల్లుళ్లు నేత్రదానానికి అంగీకరించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

సుల్తానాబాద్‌రూరల్: పట్టణంలోని శాస్త్రినగర్ వద్ద గల రాజీవ్ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శాస్త్రినగర్‌కు చెందిన శ్రీనివాస్, స్వప్నకాలనీకి చెందిన రమేశ్ బైక్‌పై శాస్త్రినగర్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా కరీంనగర్ నుంచి పెద్దపల్లి వైపునకు వెళ్తున్న కారు ఢీకొన్నంది. దీంతో బైక్‌పై ఉన్న వారిద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో వెంటనే పోలీసులు, స్థానికులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

యువత కుటుంబానికి అండగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న సైబర్ క్రైం పోలీసులు

రామగుండం: ప్రతి గ్రామంలో విద్యార్థులు ఉన్న యువత ఉద్యోగాల కోసం పోటీ పడాలని, అర్హత లేని యువత స్వయం ఉపాధి దిశగా ఆలోచించి కుటుంబానికి అండగా ఉండాలని సూచించారు. అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామంలోని క్రీడా మైదానంలో ఆదివారం సైబర్ క్రైం పోలీసుల ఆధ్వర్యంలో యువతకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో గంజాయి, హ్యాష్ ఆయిల్ తరలించినట్లు, సేవించినట్లు తమ దృష్టికి వస్తే జైలు పాలవక తప్పదని హెచ్చరించారు. అవగాహన కార్యక్రమంలో అంతర్గాం ఎస్సై బోయ వెంకట్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

క్రికెట్ విజేతలకు బహుమతి ప్రదానం


బహుమతి ప్రదానం చేస్తున్న సీఐ, చైర్‌పర్సన్

మంథని: మండలంలోని గుంజపడుగు గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు మబ్బు శ్రీనివాస్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీపాద జీపీఎల్ క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఆదివారం బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో మంథని సీఐ వెంకటేశ్వర్లు, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ, ఎస్సై రాణివర్మ, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఊదరి శంకర్, మండల యూత్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మాజీ సర్పంచ్ ఊదరి ఓదెలు, నాయకులు మీటుకు రామ్మూర్తి, రాపల్లి సమ్మయ్య, బోగ లింగయ్య ఉన్నారు.

లయన్స్‌క్లబ్ ఎలైట్ నూతన కార్యవర్గం


అభినందిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

పెద్దపల్లిరూరల్: లయన్స్‌క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడిగా భాస్కర్‌రావు, కార్యదర్శిగా అనిల్, కోశాధికారిగా వినోద్‌తో లయన్ డాక్టర్ విజయ ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ ఆధ్వర్యంలో ఏడేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు విజయ తెలిపారు. కార్యక్రమంలో బాబురావు, శ్రీనివాస్, ఆనంద్, జయప్రకాశ్, జైపాల్‌రెడ్డి, అశోక్‌కుమార్, నరేశ్, సంపత్‌రావు, సుష్మ, శ్రీనివాస్, రమేశ్, కుమార్, వంశీరాజ్, భిక్షపతి, వెంకటేశ్, అలీఫ్ పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ముత్తారం: ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీపీ కోరారు.

బీఆర్‌ఎస్‌తోనే సింగరేణికి అన్యాయం

ముత్తారం: గత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పాలకులతోనే సింగరేణి సంస్థకు అన్యాయం జరిగిందని బీజేపీ మండలం అధ్యక్షుడు బిరుదు గట్టయ్య ఆరోపించారు. ఆదివారం ముత్తారంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాడిచెర్ల జెన్‌కో, కోయగూడ, ఇల్లెందులో గనులను వేలం ద్వారా ప్రయివేట్‌కు అప్పజెప్పింది బీఆర్‌ఎస్ కాదా అని ప్రశ్నించారు. సింగరేణి కార్మికుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బీజేపీని నిందించడం బీఆర్‌ఎస్‌ది సరికాదన్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్‌గా రవీందర్



గోదావరిఖని: రామగుండం ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్‌గా గంటా రవీందర్‌ను ఆదివారం ఎన్నుకున్నారు. గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

నిత్యావసరాలు పంపిణీ

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి గేట్ గ్రామానికి చెందిన వేముల అనసూర్య కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధురాలికి మద్దెల ప్రసాద్ ఆదివారం నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ముత్యాల ప్రవీణ్‌కుమార్, అన్వేష్‌కుమార్, భానుచందర్, మహేశ్, రాజు పాల్గొన్నారు.

నేడు టీచర్లకు డెమో క్లాస్

కాల్వశ్రీరాంపూర్: మల్యాల మోడల్ స్కూల్‌లో పార్ట్‌టైం టీచర్ నియామకం కోసం ఈనెల 24న డెమో క్లాస్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు కామర్స్, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు సోషల్ సబ్జెక్టు బోధించాల్సి ఉంటుందన్నారు. అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నియామకం

ధర్మారం: మండలంలోని దొంగతుర్తి ట్రాలీ యూనియన్ అధ్యక్షుడిగా అలువాల రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం ట్రాలీ యూనియన్ సభ్యులు సమావేశమై కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వెన్నం రమేశ్, ఉపాధ్యక్షుడిగా ఈర్ల రమేశ్, ప్రధాన కార్యదర్శిగా కునారపు వెంకటేశ్, కోశాధికారిగా జెట్టి రవి, సభ్యులను ఎన్నుకున్నారు.

సామాజిక సేవలో ముందుండాలి


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

సుల్తానాబాద్: రిక్రియేషన్ క్లబ్ సభ్యులు సామాజిక సేవలో ముందుండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండల కేంద్రంలో ఉన్న రిక్రియేషన్ క్లబ్ సభ్యుల ఎన్నిక కార్యక్రమానికి ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ సభ్యులు పేదరిక నిర్మూలనకు ముందు వరుసలో ఉండాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. క్లబ్ ఉపాధ్యక్షుడిగా కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల రామేశ్వర్‌రెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శిగా ముస్త్యాల రవీందర్, క్రీడా సాంస్కృతి కార్యదర్శిగా రమేశ్, కోశాధికారిగా అబ్దుల్ కాలిక్, కార్యవర్గ సభ్యులుగా రాజేంద్రప్రసాద్, మైసయ్య, శ్రీధర్, దామోదర్‌రావు, అశోక్‌రావు, లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రాజయ్య, నర్సయ్య, యుగేందర్ వ్యవహరించారు. అనంతరం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


కమాన్‌పూర్: క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు


సుల్తానాబాద్‌లో స్వీట్ల పంపిణీ

జూలపల్లి: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం రుణమాఫీతో పాటు రైతు భరోసా అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ నాయకులు, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు నర్సింహయాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండు వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే విజయరమణారావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. నాయకులు బొజ్జ శ్రీనివాస్, గండు సంజీవ్, పీఏసీఎస్ చైర్మన్ వేణుగోపాలరావు, ఎంపీటీసీ దండె వెంకటేశం, బండి స్వామి, కొమ్మ పోచాలు, మానుమండ్ల శ్రీనివాస్, తిరుపతి, కందుకూరి అంజయ్య, లింగయ్య, గౌస్‌పాషా, అతిక్, రాజయ్య, పాటకుల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం

కమాన్‌పూర్: కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమని, ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.2లక్షల పంట రుణాలను మాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రైతుల పంట రుణాలను మాఫీ చేయడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలో ఆదివారం పార్టీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పార్టీ నాయకులు మల్యాల తిరుపతి, ఇన్వర్, రంతు సత్యనారాయణ, అంబీరు శ్రీనివాస్, పిల్లి శేఖర్, కిషన్‌రెడ్డి, కృష్ణమూర్తి, ముస్తాక్, మహేశ్, లల్లూ, రాజయ్య, రఫీక్ పాల్గొన్నారు.

మంథనిలో సంబరాలు

మంథని: మంథనిలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచారు. పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అత్తం సదానందం, పట్టణ అధ్యక్షుడు నరెడ్ల ఓదెలు, ఎంపీపీ కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఉన్నారు.

రామగిరి: మండలంలోని సెంటనరీకాలనీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, నాయకులు తోట చంద్రయ్య, గంట వెంకటరమణారెడ్డి, కండె పోశం, కొప్పుల గణపతి, కోట రవీందర్‌రెడ్డి, సందెల కుమార్, తీగల రాయమల్లు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. డీసీసీ ఉపాధ్యక్షుడు మినుపాల ప్రకాశరావు, బ్లాక్ కాంగ్రెస్ చైర్మన్ దామోదర్‌రావు, మండల అధ్యక్షుడు చిలుక సతీశ్, మాజీ సర్పంచ్ అన్నయ్యగౌడ్, సాయిరి మహేందర్, కుమార్ కిషోర్, నోముల రాజిరెడ్డి, రామన్న, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, ప్రభాకర్, రాజమౌళి, చక్రధర్ ఉన్నారు.

ఎలిగేడు: మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు మండిగ రేణుక, రాజనర్సయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, దుగ్యాల సంతోష్‌రావు, పల్లెర్ల వెంకటేశ్, తిరుపతి పాల్గొన్నారు.

ఓదెలలో సంబరాలు

ఓదెల: ఓదెలలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రుణాలను మాఫీ చేసినందుకు గాను కాంగ్రెస్ నాయకులు సంబరాలను జరుపుకున్నారు. ఆదివారం ఓదెలలోని చౌరస్తా వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసిందన్నారు.

ఓరియంటల్ సేవా సంస్థగా లయన్స్ క్లబ్‌కు గుర్తింపు


ఉప గవర్నర్‌ను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

ధర్మారం: అన్ని రంగాల్లో విశిష్ట సేవలందిస్తూ నంబర్ వన్ ఓరియంటల్ సేవా సంస్థగా లయన్స్‌క్లబ్‌కు గుర్తింపు వచ్చిందని కరీంనగర్ జిల్లా త్రీ 20జీ ఉప గవర్నర్ కోదండరాములు అన్నారు. ధర్మారం మండలం ఎర్రగుంటపల్లిలోని మహేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ధర్మారం నూతన లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా తలమక్కి రవీందర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. కోదండరాములు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ అందించిన సేవలను యూఎస్‌ఏ సైతం గుర్తించిందన్నారు. ఇప్పటి వరకు 12 లక్షల మందికి వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేసినట్లు ఆయన వివరించారు. ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. డీసీఎస్ శ్రీనివాస్‌రావు, డీసీటీ ఇరుకుల్ల ఆనందం, ప్రోగ్రాం సైట్ పర్సన్ సామ ఎల్లారెడ్డి, జోన్ చైర్‌పర్సన్ డాక్టర్ కామిని శ్రీనివాస్, రీజనల్ చైర్మన్ తన్నీరు రాజేందర్, కార్యదర్శి డాక్టర్ మునీందర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మారం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా రవీందర్

ధర్మారం లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా తలమక్కి రవీందర్‌శెట్టి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఎండీ ముజాహిద్, కోశాధికారిగా కట్ట రమేశ్, ఉపాధ్యక్షులుగా ఇప్ప మల్లేశం, బొట్ల లక్ష్మీనారాయణ, ధరణి క్లబ్ అధ్యక్షురాలిగా కామిని మంజుల, ప్రధాన కార్యదర్శిగా తన్నీరు పద్మ, కోశాధికారిగా నాడేం శ్రీవిద్య, ఉపాధ్యక్షురాలిగా చింతపండు జలజ, సభ్యులను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ నాయకురాలు సుజాత మృతికి సంతాపం



కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మొట్లపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు తులా సుజాత అమర్‌నాథ్ యాత్రకు వెళ్లగా మార్గమధ్యంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం నిర్వహించిన సంస్మరణ సభలో జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ కౌసల్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్‌రెడ్డి ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు. మాజీ సర్పంచులు తులా మనోహర్‌రావు, ఆడెపు రాజు, కోమల మల్లమ్మ, ముద్దసాని రాజయ్య, గోనె శ్యాం, నాయకులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి బోనాలు



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం కనగర్తి, కాపులపల్లి గ్రామాల్లో ఆదివారం పెద్దమ్మతల్లి బోనాలు ఘనంగా జరుపుకున్నారు. ముదిరాజ్ కులస్తులు తమ ఆరాధ్యమైన దైవమైన పెద్దమ్మతల్లి ఆలయానికి బోనాలతో వెళ్లి మొక్కులు సమర్పించారు.

న్యాయం చేయండి

మంథని: రామగిరి మండలానికి చెందిన శివకుమార్ తనను మోసం చేశాడని, న్యాయం చేయాలని అదే మండలం బేగంపేటకు చెందిన ఓ మహిళ కోరింది. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు.